24.6.1994 ... సంపుటి ... సంచిక 25, వెల: రూ. 2.00 లు   Phone : 27354   Regd. No. ...

జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

కోట్లకు ఎసరు?

వచ్చే ఎన్నికల్లో సొంత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గట్టెక్కించడానికి ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు తన రాజకీయ మంత్రదండాన్ని ప్రయోగిస్తారా ? ఐదేళ్ళ ఏలుబడి సమావేశాల సందర్భంగా అన్ని వర్గాల అభిప్రాయాలు తెలుసుకున్న మీదట రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై పి.వి. ఒక నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. దీంతో పీసీసీ ఏ క్షణం ఏ నిర్ణయం తీసుకుంటారోనని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఢిల్లీ నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం పీవీ రెండు రకాల ప్రత్యామ్నాయాల్ని ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తున్న ప్రస్తుత తరుణంలో అన్ని వర్గాలను కూడగట్టుకొని తెలుగుదేశాన్ని 'ఢీ'కొనే సత్తా గల నాయకుడి నేతృత్వంలో ఎన్నికల్లో తలపడాలి. ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డి వ్యవహార సరళిని గమనిస్తే మితవాదనాయకుడిగా కొనసాగాలను కుంటున్నారే తప్ప అందర్నీ కలుపుకొని పోయి దారిని నిర్దేశించడం లేదు. కాబట్టి విజయ భాస్కరరెడ్డి నాయకత్వంలో ఎన్నికలను ఎదుర్కొంటే 1983లో మాదిరిగానే అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ఎన్టీఆర్‌కు ధారాదత్తం చేయటం తథ్యమని స్పష్టమైంది. కాబట్టి విధిలేని పరిస్థితుల్లో విజయ భాస్కరరెడ్డిని పక్కనబెట్టి ఆఖరి కృష్ణుడ్ని రంగ ప్రవేశం చేయించాలన్న ఆలోచన వుంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ సమయంలో ముఖ్యమంత్రిని మారిస్తే పార్టీకి నష్టం కలుగుతుందన్న వాదన కూడా మరోవైపు వుంది. అయితే

కొరవ 11 వ పేజీలో

అనారోగ్యం సాకు చెప్పి ఇంటికి పంపే ఆలోచనలో వున్నాడట పివి!



అలనాటి చాణక్యుడే మీలో
పరకాయ ప్రవేశం చేసి వుండగా,
వేరే మంత్రదండమెందుకు, దండగ?

(మూడేళ్ల పరిపాలనా విజయోత్సాసంతో పివి)

పెంచలకోన ట్రస్టుబోర్డు ఎంత పని చేసింది?

"జనార్ధన రెడ్డి ముఖమైనా చూడము"

ముఖ్యమంత్రి దగ్గర మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రతిజ్ఞ

పెంచలకోన ట్రస్టుబోర్డు జిల్లా రాజకీయాలను ఒక కుదుపు కుదిపింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వర్గాల పోర్లియ బోతున్నది.

రాష్టరులో ఆనం వారి ప్రాభవాన్ని తగ్గించేందుకు మాగుంట సుబ్బరామిరెడ్డి ఆ నియోజక వర్గ రాజకీయాలలో తల దూర్చడం జరిగింది! తను ఇటీకి గుర్తుగా ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి యానాదిరెడ్డి తన జేబులోని మనిషి కాబట్టి పెంచల కోన ట్రస్టుబోర్డుకు ఆనం వ్యతిరేకులను నియమించ జేశారు. రామనారాయణ రెడ్డి, వివేకానందరెడ్డి

> **మాగుంటతో కలసి నడవడానికి జకరెడ్డి, యానాదిరెడ్డి సిద్ధమౌతున్నారు. సిఎంకు, పిఎంకు కూడా జనార్ధన రెడ్డి పై చాడీలు చెప్పారు!**

కలసి ముఖ్యమంత్రికి మొరపెట్టుకోవడంతో ఆయన చరిత్రలో లేని విధంగా, ప్రమాణ స్వీకారం కూడా చేసిన ట్రస్టుబోర్డును రద్దు చేస్తూ అసాధారణ ఉత్తర్వులు జారీ చేయించారు. రాష్టరులో మిమాటే చెల్లుతుందని ఆనం సోదరులకు చెప్పి పంపారు. ఇది మాగుంట సుబ్బరామిరెడ్డి గారికి తీవ్రమైన అవమానంగా పరిణమించింది. చాలా పట్టుదలగా తీసుకున్నారా వివాదాన్ని. ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి, అన్ని రకాల పత్రిల్లా తెచ్చి, తమ కిది ప్రతిష్టా సమస్య అని నచ్చ చెప్పారు. వారి మొగమాటానికి, పట్టుదలకు మెత్తబడిన ముఖ్యమంత్రి తాను చేసిన

ఉత్తర్వును తానే రద్దు చేస్తూ, తిరిగి 16 తేది కొత్త జిఓ ఇచ్చారు. దాని ప్రకారం మొదట నియమించబడిన ట్రస్టుబోర్డు సభ్యులు యధా తదంగా కొనసాగుతారు. పెంచలకోన ఆధిపత్య పోరాటంలో అంతిమ విజయం మాగుంట సుబ్బరామిరెడ్డి గారికి లభించింది; ఆనం వారు వెనకబడిపోయారు.

ముఖ్యమంత్రిలో హఠాత్తుగా అంత మార్పు రావడానికి కారణమేమి? ఆనం వారు తనను మొదట కలిసినప్పుడు సంబంధిత మంత్రికి మాట మాత్రం కూడా చెప్పకుండా, మంత్రివేసిన నియామకాన్ని రద్దు చేసిన వాడు, తిరిగి తన ఉత్తర్వును తానే ఎందుకు రద్దు చేసుకున్నాడు? విశ్వసనీయంగా తెలుస్తున్న సమాచారాన్ని బట్టి జిల్లా రాజకీయాలలో శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డికి వ్యతిరేకంగా, ప్రత్యక్ష పోరాటం ప్రారంభించి, అందుకు తానే సారథ్యం వహిస్తానని మాగుంట సుబ్బరామిరెడ్డిగారు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వారిని దగ్గరకు తీసినట్లున్నారు. నెల్లూరు జిల్లాలో జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా ఒక వర్గం తయారు చేసి, చెక్‌లో వుంచాలన్న ఆలోచన విజయ భాస్కరరెడ్డి గారికి మొదటి నుంచి వుంది. జలగం వెంగళరావు, వైఎస్ రాజశేఖరరెడ్డిల విషయంలో ఆయనదే మార్గమనుసరించారు. అయితే ఖమ్మం, కడపలలో జరిగినంత సులభంగా నెల్లూరులో ఆయన పాచిక పారలేదు. యానాదిరెడ్డికి మంత్రిత్వం ప్రసాదించినా, జకరెడ్డికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా వారు ఆశించిన స్థాయికి ఎదగ లేదు. జనార్దనరెడ్డికి

జిల్లాలో ఎదురే లేకుండా పోయింది. మాగుంట సుబ్బరామిరెడ్డి గారికి చాలా కాలం నుంచి జిల్లాలో స్వతంత్రంగా ఒక వర్గానికి నాయకత్వం వహించాలనే అభిలాష వుంది. అంత కాలం జనార్దనరెడ్డిని ఎదిరించే సాహసం చేయలేక పోయారు. ఎదిరించడానికి లోకెవ్వరూ రాలేదు కూడా! ఇప్పుడు సాక్షాత్తు ముఖ్యమంత్రే అండగా వుంటానని హామీ ఇచ్చారు కాబట్టి, కింకిణం కట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. దీనిని గమనించవలసినదిగా

ఆవేశానికి పోయి అనర్థాలు తెచ్చు కుంటున్నారు!

పెంచలకోన ట్రస్టు బోర్డు విషయంలో తమ వర్గానికె ఉత్తర్వు ఇవ్వమని అడుగుతూ, అందుకు ప్రతిగా ముఖ్యమంత్రికి చాలా బాసలు చేశారట సుబ్బరామిరెడ్డిగారు.

వాటిలో ప్రధానమైనది - "జనార్ధనరెడ్డి ముఖమైనా చూడబోము" అన్నది. ఈరోజు నుంచే జిల్లాలో తాము ప్రత్యేక వర్గంగా చలామణి అవుతామని, జనార్దనరెడ్డితో అన్ని సంబంధాలూ తెంచుకోవడమే

కాకుండా, అయిన్నా ప్రతి విషయంలోనూ ఎదిరించి నిలుస్తామని, సభలకు కూడా పోబరు అనో అని ప్రతిజ్ఞ చేశారట సుబ్బరామ రెడ్డి గారు. దీనికి తగ్గట్టు 19 తేది ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ మాదాల జానకిరాం ఏర్పాటు చేసిన సభలకు సుబ్బరామిరెడ్డే కాకుండా, ఆయన వర్గం మొత్తం గైర్ హాజరైంది. ఉదయగిరి స్వంత నియోజక వర్గంలో భాగం. కాబట్టి, దీన్ని వాతావం క్రిందనే చూడాలి!

ఎన్నికలు నాలుగు నెలలలో పెట్టుకొని వ్యక్తిగత కక్షలు, కార్పణ్యాలతో పార్టీని నవ్వుల పాల్జేయడం; ఇంత కాలం చేసిన స్నేహితాలను వదలుకొని శత్రుత్వానికి కాల్దువ్వడం చాలా విచారకరం. సుబ్బరామి రెడ్డి గారి సంతో రాడంవలో, ఆయన ఆలోచన లెవెల్లో తెలియదు గాని, ప్రతి కాంగ్రెస్ వాదీ చింతిల్లే పరిణామం ఇది.

అయితే జిల్లా కాంగ్రెస్‌లో చీలిక, ప్రత్యేక వర్గం ఆయన అనుకున్నంత సులభమా? జనార్దన రెడ్డితో విభేధించే సాహసం, విభేధించి రాజకీయ మనుగడ సాగించగల వాళ్ళు మాగుంట వారిలో వున్నారా? వుండినా వారితో కలసి వచ్చేదెవరు? యానాది రెడ్డి పేరుకు మంత్రే కాని, కావలి ఎల్లలు దాటితే జీరో! జకె రెడ్డి నెల్లూరు టౌన్ దాటి ప్రక్కకు రారు, రాలేరు; టౌన్‌లోనూ ఆయనకు స్వంత వర్గమంటూ లేదు. వీరిద్దరూ మినహా వచ్చే వారెవరు? జానకి రాం నుంచి సివి శేషారెడ్డి వరకు అందరూ తమతో కలసి వస్తారనే భ్రమలో వున్నట్టున్నారు. రాజకీయం తెలిసి వేసే అంచనాలు కావవి. ఎవరెవరన్నా,

ఎవరు కాదన్నా జనార్దన రెడ్డి ఈ జిల్లాలో చైతన్య వంతమైన కాంగ్రెస్ శక్తి. ఆయన మనుషులను ప్రక్కదారి పట్టించడం వీలయ్యే పనికాదు. గూడూరు డివిజన్‌లో అయితే ఆయన్ని కాదని ఒక్క నాయకుడు, కనీసం గ్రామస్థాయిలో కూడా బయటకు రాడు. సివి శేషారెడ్డి, పెంచలయ్య ప్రకాశరావులు రామచంద్ర హనుమాన్‌ల క్రింద లెక్క. ఆత్మకూరు సుందర రామిరెడ్డి విశ్వాస ఘాతకుడు కాదు, కాబోడు. జానకి రాంకు రాజకీయం తెలుసు. పైపై మెరుగులకు భ్రమసి పోడు.

ప్రజలలో పార్టీని నవ్వుల

> **ఎన్నికల సమయంలో వ్యక్తిగత ఆవేశ కావేషాలు పెంచుకొని పార్టీని చీల్చడం, స్నేహితాలు వదలి శత్రుత్వాలు పెంచుకోవడం సమంజసమా?**

పాల్జేయడం, కార్యకర్తలలో గందరగోళం సృష్టించడం, తాము వెర్రివేషడం, తప్ప ఈ ప్రత్యామ్నాయ వర్గం ఏర్పాటు ప్రయత్నం వల్ల ఏమీ ఒరగదు. ఏమీ జరగదు. ఇది ఎంత త్వరగా గ్రహించుకుంటే అంత మంచిది.

జిల్లాలో ఇప్పటికేమీ లేదు కాని, జిల్లా బయట మాత్రం జనార్దన వ్యతిరేక ప్రచారం మొదలై పోయింది. సిఎం దగ్గర చాలా సుదీర్ఘంగానే పితూరీలు విప్పిందారట. నాటిల ప్రధాన మంత్రి జరిపిన రాష్ట్ర పర్యటనలో సమావేశంలో జనార్దన

కారణ 7వ పేజీలో

జనతలేనిదళ్

జనతాదళ్ పార్టీ మరొక సారి చీలిపోయింది. జార్జిఫెర్నాండెజ్ నాయకత్వంలోని 14 మంది పార్లమెంట్ సభ్యులు పార్టీనుంచి బయటపడి స్వంత కుంపటి పెట్టించు కున్నారు. చీలికలు జనతాదళ్‌కు సర్వసాధారణం. అసలా పార్టీయే అతుకులు వేసి కుట్టిన బొంత వంటిది. అది చినిగి, ముక్క చెక్కలవడం విడ్డూరం కావడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. అయితే, కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా జాతీయ రాజకీయాలను కొద్ది కాలమే అయినప్పటికీ ప్రభావితం చేసిన ఒక పార్టీ, ఇంత దయనీయస్థితిలో పతనం కావడం శోచనీయం.

గత మూడేళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి లల్లూ ప్రసాద్ యాదవ్ దాదాగిరి జనతాదళ్‌లో పెరిగి పోతూవుంది. పార్టీ ప్రభుత్వాలంటూ దేశంలో వుండేవి రెండేరెండు కాబట్టి, అందులో ఒక దానిని కోల్పోవడం ఇష్టంలేక అందరూ సర్దుకు పోతుండినారు. కాని మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలో లల్లూ పెత్తందారీ తనానికి పోషవడి జనతాదళ్ అధ్యక్షుడు ఎస్‌ఆర్ బొమ్మాయ్ పదవికి రాజీనామా చేయడం; ఆ బాధ్యత స్వీకరించడానికి వి.పి.సింగ్ ససేమిరా వప్పుకోక పోవడం; రామ్ విలాస్ పాశ్వాన్, శరద్ యాదవ్ వంటి ఉద్దండులు పదవిని చేజిక్కించుకోవడానికి లల్లూ సహకారంతో కుట్రలు పన్నడం జనతాదళ్ నాయకత్వంలో ఆందోళనను పెంచాయి. అసలే ఆ పార్టీ జనత లేని దళ్ క్రింద లెక్క. అక్కడ కార్యకర్తలకంటే నాయకుల సంఖ్య ఎక్కువ. నాయకులూ ఆషామాషీ వారు కారు. తమ తమ వ్యక్తిగత శక్తి సామర్థ్యాలలో ఒక్కొక్కరు ఒక్కొక్క మేరు పర్వతం వంటివారు. ఎవరికి సంబంధించి వారికి స్పష్టమైన సిద్ధాంతాలు, విధానాలు, వర్గాలు, అనుచర బృందాలు వున్నాయి. అనేకసార్లు చారిత్రాత్మకాలన్ని వారుకోర దానికి, బోఫోర్స్ దుష్ప్రచారం వల్ల అనాడు దేశంలో ప్రచండంగా వీస్తుండిన రాజీవ్ గాంధీ వ్యతిరేక ప్రభంజనం పుణ్యమా అని వీరందరూ ఒకటైనారు. చంద్రశేఖర్ ఈ ఐక్యతకు తొలిపోటు పొడిచారు. ప్రభుత్వం కుప్పకూలింది. ప్రతిపక్షంగా జనతాదళ్ ప్రాధాన్యతకు అజిత్ సింగ్ మొదటి కత్తివేటు వేశాడు. దానితో పార్టీ నామమాత్రావశిష్టమై పోయింది. పార్టీ అధ్యక్ష పదవి స్వీకరించడానికి ఎవరూ ఇష్టపడనంత దీన స్థితికి దిగజారి పోయింది. కొరవ సరవా దానికేదైనా అస్తిత్వం మిగిలి వుంటే, ఈ చీలికతో అదీ పోయింది. జార్జిఫెర్నాండెజ్, చంద్రజిత్ యాదవ్, మాజీ స్పీకర్ రబిరే, వివాదస్పద ముస్లిం నాయకుడు సయ్యద్ షాబుద్దీన్, సలీం యూసఫ్ వంటి హేమా హేమీలందరూ వెలికి వచ్చేశారు. ఒరిస్సా ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ రెడీగా వున్నారు. వీరందరూ పోయిన తర్వాత ఆ పార్టీవున్నా లేనట్లే. పేరుకోసే మృతదేహం క్రింద లెక్క.

జనతాదళ్ పార్టీకి మొదట రూపకల్పన చేసి, అంచర్చి ఒక త్రాటిమీదకు తెచ్చిన రామకృష్ణ హెగ్డె ఎప్పుడో చెప్పారు- జనతాదళ్‌ను రద్దు చేసెయ్యాలని. అప్పుడాయన మాట ఎవరూ విన్పించుకోలేదు. ఇప్పుడు ఒకరికి శ్రమ లేకుండా దానంతట అదే అదృశ్యమైపోతున్నది.

జనతాదళ్ నుంచి తొలుత చీలిన చంద్రశేఖర్ స్వంత పార్టీ పెట్టు కున్నారు; అజిత్ సింగ్ కాంగ్రెస్‌లో చేరిపోయారు. జార్జిఫెర్నాండెజ్ ఏమి చేయనున్నారో ఇంకా స్పష్టం కాలేదు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా దాని ప్రభావం జాతీయ రాజకీయాలపై పెద్దగా వుండదు. ఫెర్నాండెజ్ వంటి కరడు కట్టిన కాంగ్రెస్ వ్యతిరేకి, పివితో చేతులు కల్పుతాడని వూహించడం కూడా వ్యర్థం. స్వంత పార్టీ పెట్టుకుంటే, ప్రజలలో దానికి ఆదరణ వుండే అవకాశమే లేదు.

ఏది ఏమైనా జాతీయ రాజకీయ రంగం నుంచి జనతాదళ్ వంటి అభ్యుదయ ప్రతిపక్ష పార్టీ అదృశ్యం కావడం శోచనీయం. వ్యక్తిగతంగా సచ్ఛీలత, సిద్ధాంత నిబద్ధత, పరిపాలనా దక్షత, ప్రజలలో గౌరవ మన్ననలు కల్గిన నాయకులు ఎందరో ఈ పరిణామం వల్ల రాజకీయ కార్యకలాపాలకు దూరమై పోతారు. బిజెపి వంటి మత తత్వ పార్టీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా రూపు దిద్దుకుంటున్న ఈ దుర్దినాలలో ఇందరు నాయకులు రాజకీయాలను ప్రభావితం చేసే స్థితిని కోల్పోవడం వల్ల ప్రజలే ఎక్కువగా నష్టపోవలసి వుంటుంది. కాని అది అనివార్య పరిణామం. అయా నాయకుల స్వయంకృతాపరాధం. వారిని చరిత్ర ఎప్పుడికీ క్షమించదు.

జమీన్‌రైతు

అన్ని కులాల వారికీ రాజకీయ ప్రాతినిధ్యమివ్వాలి!

వయసుడిగిన పండు ముదుసలి నిలబడటానికే వదవ టానికి పూతకర్ర పాయమెంత అవసరమో, వెనుకబడ్డోళ్లు జన జీవన స్రవంతిలో కలసి పోవడానికి ప్రభుత్వ సాయమూ అంతే అవసరం. శ్రీ. పూలపల్లి వేరు వేరుగా గుర్తించడమెంత సులభమో, సమాజంలో అట్టడుగున బడ్డ చిట్టి పొదదుల్ని వారి కులాలను, తెగలను గుర్తించడమూ అంతే సులభం. ఎస్.సి. ఎస్.టి., బి.సి.లు సమాజంలో అనేకానేక చారిత్రక కారణాల వల్ల వెనుకకు నెట్టబడ్డారు. వారంతా రాజకీయ ప్రాధాన్యత లేక సమాజంలో చూపు చూడబడు తున్నారనేది కాదనలేని వాస్తవం. అందుకే అన్ని కులాల వారికీ జనాభా దామాషా ప్రాతిపదికగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి. అది జరిగిన నాడే సామాజిక న్యాయం జరిగినట్లు లెక్క. ఈ న్యాయాన్ని ప్రతిష్ఠించటానికి మేధావు లందరూ సమాయత్తం కావాలి.

గూడూరు -పి.వి. ప్రభాకర రావు

స్వామీజీలకు ఎందుకి హంగామా?

మంచిని గూర్చి బోధించే మహా మనుషులైన స్వామీజీలకు ప్రచారం ఎందుకో అర్థం కావడం లేదు. ఇటీవల జరుగుతున్న ధార్మిక సభలకు పత్రికల్లో అడ్వర్టయిజ్‌మెంట్లు, కటౌట్లు, బ్రహ్మాండమైన స్టేజీలు, స్వామీజీల వేషధారణ చూస్తుంటే ఆశ్చర్యం కల్గుతుంది. స్వామీజీలు జన బాహుళ్యంలో అజ్ఞానం తొలగించి జ్ఞానోదయాన్ని కల్గించాలి. హంగామాల వల్ల వేదాంత సభలకు తండోప తండాలుగా జనం వచ్చినా వారిలో

జనవాణి

ఎంత మంది చైతన్య వంతులు అవుతున్నారో చెప్పడం కష్టం. నాకు తెలిసినంత వరకు విన్నంత సేపే విని తర్వాత స్మశాన వైరాగ్యం వలె ఇంటికి పోయి లోపే మెదడుకెక్కిన జ్ఞానాన్ని దులిపేస్తున్నారు. ప్రస్తుత ప్రపంచంలో మోసమే ముందుకు నడుస్తున్నది. ఏది ఏమైనా జీవిత విధానాన్ని మార్చు చేయగల, సగటు మనిషిని ఉత్తేజ పరచగల, పేద వానిని ఆదుకోగల వుపన్యాసాలే శ్రేష్ఠమైనవి. ఈ స్వామీజీల ఊక దంపుడు ఉప న్యాసాలు నిష్ప్రయోజనం.

గూడూరు -అవుల కొండయ్య

గాయత్రీ మంత్రాన్ని స్త్రీలు ఉచ్చరించవచ్చా?

గతవారంలో నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో జరిగిన గాయత్రీ మంత్ర దివ్య యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమంలో ఎక్కువగా స్త్రీలే పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించారు. స్త్రీలు గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించ కూడదని అనాదిగా పండితులు చెప్తుండేవారు. కార్యక్రమ నిర్వాహకులు మాత్రం 24 పర్యాయాలు షష్టిగా ఈ కార్యక్రమాన్ని జరిపించి కొత్త దనానికి నాంది ప్రస్తావన చేశారు. పూర్వం వంటింటికి ఆడవాళ్లు పరిమిత మయ్యారు కాబట్టి అన్ని హంగులూ మగవాళ్లకే. ఈనాడు విద్య, విజ్ఞానం, రాచరికాల్లో కూడా స్త్రీలు పాలు పంచు కొంటున్నారు కాబట్టి మంత్ర, తంత్రాలలో కూడా మినహాయింపు పొందడం సంతోషించ దగ్గ విషయం.

నెల్లూరు -విద్వాన్‌మల్లికార్జునశర

కొరవ 10వ పేజీలో

---

50 ఏళ్ళ క్రితం ఈవారం

26- 6 - 1944

పేజీలు : 6 వెల : 0-1-6

జమీన్‌రైతు

నెల్లూరు ముచ్చట్లు

వి.ఆర్.కాలేజి

ఎ.సి.రెడ్డి రావుసాహెబ్, చాలా కాలం వుంటారు. 'ప్రిన్సిపల్' రాతిలో తేలిపోతుంది.

ఈ స్నేహ మర్యాదలతో మాకు కాలేజి అభ్యున్నతి చూస్తే ... ఇంతకు 'ప్రిన్సిపాల్' ... ఏమిటి?

ఖడేరావ్

"స్థాన బలిమిగాని తన బలిమి గాదురా" అన్నాడు విశ్వదాభిరామడు-

ఈ మధ్య ఒకనాడు పూర్తిగా మనుష్యులను ఎక్కించుకొని దారిన పోతున్న బస్సును తరటం షాప దగ్గర ఒక నాయుడు 'ఖడేరావ్' నిల్చేశాడు. స్థానబలము - సౌందర్యం - లేనిది కాదు. యుగాల తరబడిగా ... అగిపోయింది. కారణం విచారించగా అంతకు ముందొకనాడు అనాయుణ్ణి ఎక్కించుకొని వచ్చి షాపు దగ్గర దింపకుండా దూరంగా దింపేసి యెర్పిందట యీ పాడు బస్సు. అందుకు శాస్తి యిది. డ్రైవర్లకు కండక్టర్లకు శిక్షవిధించాలిగాని దారిన పొయ్యే ప్రయాణీకులను శిక్షించడం న్యాయంలేని పని. ఇంతలోకి సి.ఐ.యస్.ప వగయిరాలు అదారిన వచ్చారు. ఆ బస్సు మొరపెట్టుకొన్నది. ఏమిటి కథ అని అధికారి నీళ్లలో వున్న మొసలిని అడిగాడు. "నీళ్లలోని నేను ఏనుగు యేనుగుకు భాగులా" నన్నది. "బైట శుక్కపేత భంగపడవా" అంటె ఇదేంమిట్రో నాకు తెలియకున్నది. ... అన్నాడు అధికారి ప్రక్కనున్న సర్కిల్‌కు అప్పగించాడు. ఇది జపానువాడు అస్సాంలో కాలుపెట్టిన నాటి మాట. "అభ్యాసమా?" అని మాతుండు శౌనకాది మహామునుల వడిగినట్లు చెంచులక్ష్మిని అహోబల నారసింహుడ డిగె!

అవి-ఇవి

జమీందారీ బిడ్డలంతా ఈ దినాల్లో కాలేజీలకు వెళ్ళి ఉన్నత విద్య నభ్యసిస్తున్నారు. వెంకటగిరి సంస్థానం మాత్రం అప్పటిదాకా ఆ దురలవాటుకు దిగలేదు. కాని ఇప్పుడు రాజాగారి కుమారుడేమో ప్రైవేటుగా చదివి యింటర్ పరీక్షకు అప్పియర్ కావడానికై యూనివర్సిటీ వారి అనుమతి కోరారట. ఆకలోకు ఆంధ్ర యూనివర్సిటీ లక్షరూపాయలు తెమ్మన్నదని. దీని విషయమై బేరాలు సాగుతున్నవని టంకులోడు వార్త. "వరాకు మువ్వాపు దెచ్చినా నా మొగుడు వడమటి బేరగాడంటే - చాలు" నన్నదట ఒకావిడ. అట్లే లక్ష పోయినా మన కుమారరాజా యింటర్ మీడియట్ పరీక్షకు అప్పియర్ అయినాడన్న మనతే చాలు. చెరువులు వగయిరాలు రిపేరు చేయడానికంటే మా సంస్థానానికి ఖజానా నిల్ బ్యాలన్స్ చూపుతుంది. గాని, యిలాంటి ఎన్ని సత్కార్యాలకైనా తయారే.

కొరవ 10 పేజీలో

వినాయక హాలుకు సీలు - ఎందుకంత ఆదుర్దా?

[illegible]

> వేకువ ఝామున పోలీసు బందోబస్తుతో సీలువేశారు; నిరసనగా సత్రం ధర్మకర్తల మండలి సభ్యులందరూ రాజీనామా చేశారు; ఏమాశించి మంత్రి ఇంత ఆత్రంగా ప్రవర్తించినట్లు?

రోజుల్లో ఆ స్థలానికి విలువే లేదు. నామ మాత్రపు నేల బాడుగను తీసుకొని నిర్మించారు. ఐదేళ్ల కొకసారి బాడుగ రివిజన్ జరుగుతూంది. ఇప్పుడు వారు ఏడాదికి 60వేలు బాడుగ చెల్లిస్తున్నారు. ఇతర దేవాదాయ ఆస్తులతో పోల్చిచూస్తే ఇది మంచి రేటే. ఎదురుగా వుండే రాఘవ విహార్ లాడ్జి యజమానులు ఉద్దేశ్యమే. కాని అది అమలు జరిగిన తీరులోని తొందరపాటు, ఆత్రం, స్పష్టమైన అధికార దుర్వినియోగం దున్నాక వివాదాస్పద విషయంగా మార్చాయి.

వినాయక హాలు లీజు కాలపరిమితి 1991 తోనే ... పారిపోయింది. వారు దాని పొడిగింపు ... బ్రస్టుబోర్డు ... కోర్టులో ... [illegible] ... నెలకు 4 వేల బాడుగ ... సంబంధితులకు బ్రస్టుబోర్డుకు తెలుపకుండా తొక్కిపెట్టి, నోటీసులు ఇచ్చినట్లు రికార్డు సృష్టించింది. వారం రోజుల క్రితం హఠాత్తుగా స్థలం స్వాధీనానికి ప్రయత్నించారు. దేవాదాయమంత్రి శ్రీ కలికి యానాదిరెడ్డి ఈ విషయంలో అసాధారణ శ్రద్ధ చూపారు. గంటగంటకు ఆయన నుంచి వచ్చే టెలిఫోను ఒత్తిడితో ఎండోమెంట్స్ శాఖ బెదిరి పోయింది. మొదట హాలు కూలగొట్ట డానికే అధికారులు సమాయత్తమైనారు. పోలీసు, రెవిన్యూ అధికారుల సహకారం కూడా అభ్యర్థించారు. అయితే న్యాయ సలహా అందుకు విరుద్ధంగా వచ్చింది. యాదవ సంఘాలు హాలు ముందు టెంటు వేసి ఆందోళన ప్రారంభించాయి. ట్రస్టుబోర్డు అధ్యక్షుడు, సభ్యులు ఆలజడికి పూనుకున్నారు. రగడ పెద్దదౌతుందని తెలుసుకున్న నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ ... హైదరాబాదు ట్రస్టుబోర్డు సభ్యులను ... సీలు వేసి ... 18 తేది ... 22 తేది కోర్టులో విచారణకు ... ఉదయం హాలుకు సీలు వేసారు ...

తరువాయి 7వ పేజీలో

జమీన్‌రైతు కావలి విలేఖరి, పండితుడు కేసరి సుందర రామశర్మను రామానాయుడు జయంతి సభలో తన స్వంత నిధితో సత్కరిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, వెనుక మంత్రి వసల పెంచలయ్య

నెల్లూరు సంగతులు

మద్రాసు బస్టాండు దగ్గర మసీదు

సింహపురి మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ శాఖను గాంధీనగర్‌లో బాలాజీ గ్రూప్ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పివి ప్రసన్నరెడ్డి ప్రారంభించారు. గాంధీనగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం తోపాటు మద్రాసు బస్టాండ్ వద్ద మసీదు నిర్మాణానికి సహాయ పడతామన్నారు. సంస్థ అధ్యక్షుడు ఎస్.డి. జమీర్ మాట్లాడుతూ జిల్లాలో 15 చోట్ల తమ సంస్థ బ్రాంచీలు ఏర్పాటుచేసి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ ఇబ్రహీం, షేక్ షఫీ, ఉదయగిరి నరసింహులు గౌడ్ పాల్గొన్నారు. గాంధీనగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా షేక్ సుల్తాన్, కార్యదర్శిగా డాక్టర్ దస్తగిరి ప్రమాణ స్వీకారం చేశారు.

అప్రోచ్‌రోడ్లు వేయకుంటే మళ్లీ ఆందోళన

పలు ఆందోళనల ఫలితంగా పని ప్రారంభమైన విజయమహల్ గేటు వద్ద లాక్కు బైపు బ్రిడ్జి పని దరిదాపు పూర్తి కావచ్చింది. ఆగస్టు నెలాఖరుకు పూర్తి చేస్తామన్న రైల్వే అధికారులు జూన్ ఆఖరుకే పని పూర్తి చేయనున్నారు. రైల్వేశాఖ గత నాలుగు నెలలుగా బ్రిడ్జి పనిని అఘమేఘాలమీద జరిపిస్తుంటే మునిసిపాలిటీ మాత్రం ఈరోజు వరకు అప్రోచ్ రోడ్ల పని పట్టించు కోకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నది. బ్రిడ్జి ప్రారంభానికి ఇదే సమస్య కానున్నది. ప్రజల అవసరాల పట్ల మునిసిపాలిటీ నిర్లక్ష్య వైఖరి తగదని, ఇదే ధోరణి కొనసాగితే మళ్లీ ఆందోళన చేయక తప్పదంటున్నారు మాజీ కౌన్సిలర్ పున్నం బసవయ్య.

ఇందిరాభవన్‌లో పివి పటం

ప్రధానిగా పివి నరసింహారావు ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ 21

తరువాయి 8వ పేజీలో

సణుగుడు

* తొక్కలో త్రోసి మక్కలిరగ దంతారట - అమ్మో, భయమేస్తూంది!

పాత్రికేయ వృత్తి అంటే పూలు, రాళ్లు రెండూ పైనొచ్చి పడుతాయి. అందులోనూ స్థానిక జర్నలిజంలో ఏ ప్రతి స్పందనైనా ప్రత్యక్షంగా వుంటుంది. ఎవరి గురించైతే వ్రాస్తామో, వారితో నేరుగా సంబంధాలుండడం, తరచు ఒకరికొకరు ఎదురుపడే, ముఖాలు చూసుకొనే పరిస్థితులుండడంతో స్థానిక జర్నలిజం ఎప్పుడూ కత్తిమీద సామే! తిట్టేవాళ్లు నేరుగా వచ్చి తిట్టిపోతారు; పొగిడేవాళ్లు సమక్షంలోనే ప్రశంసిస్తుంటారు. రెండింటినీ వినినట్లు వుండగలిగితేనే వంటికి ఆరోగ్యం. తిత్తి ఉబ్బిపోయి, పొగిడితే పొంగిపోవడం ఎప్పుడూ ప్రమాదకరం. ఈరోజు తిట్టిన వారే రేపు పొగిడే పరిస్థితి రావచ్చు; ఈరోజు ఆకాశానికెత్తేసే వారే రేపు పాతాళానికి త్రొక్కేయాలని కసిబూనవచ్చు. నాకెందుకనే రాజకీయ వాదులు.

డోలేంద్ర

అధికారుల చేత అధికంగా శాపనార్థాలు తినేవాడే సమర్థుడైన స్థానిక పాత్రికేయుడని నమ్మకం. వారు చేసే తప్పులు ఎంత ఎక్కువగా ఎత్తి చూపితే అంత తీవ్రంగా వారి నిష్ఠూరాలు భరించవలసి వుంటుంది. తిట్లు, శాపనార్థాలు, నిష్ఠూరాలు.

తరువాయి 8వ పేజీలో

రక్తం జుర్రుతున్న రాపూరు ఆస్పత్రి జలగలు

ఇది పేరుకు మాత్రమే ప్రభుత్వాసుపత్రి. అక్కడ ఉచితంగా వైద్యం లభిస్తుందని ఎవరైనా ఆశిస్తే వారికి అత్యంత అవమానకరమైనదన్నమాట. డాక్టర్ ఫుంటే చూపు గదవ తన్నే మొందు వాడమని చెబు తదనంతరం మొదలిక్షే చూరి మందు వేయించుకొని తిరిగి వచ్చేవరకు ప్రతి ఒక్కరికి హెమూర్తి ఇవ్వాల్సిందే. రోగుల రక్తం జలగల్లా పీలుస్తున్న ఘనత వహించిన వైద్య సిబ్బందికి రాపూరు ప్రభుత్వ ఆసుపత్రి నిలయంలా మారిపోయింది. ప్రైవేట్ ఆసుపత్రిలో ఖర్చును భరించలేని పేద రోగులు ఆసుపత్రిలోని డాక్టర్లను కలవాలంటే ముందుగా వాచ్‌మెన్‌కు తృణమో పణమో సమర్పించి ప్రసన్నం చేసుకోవాలి. తన టేబుల్ సొరుగులో పరీక్షించిన మొత్తం పడ్డాకే రోగి చేయి పట్టుకొంటారు డాక్టర్. వెంటనే బ్లడ్, యూరిన్ టెస్ట్‌కు కాగితం రాసిస్తారు. హాంసించడంలో ప్రత్యేక దిట్టమా పొందిన ఆ రక్తపరీక్ష నిపుణుడు రోగిని చిరి రోజులు పైగా పారిని రక్తాన్ని సేకరించి రిపోర్ట్ ఇవ్వడు. పాతిక రూపాయలు తన టేబుల్ పై పెట్టమంటాడు. కాదంటే ముందొచ్చినవారు చాలా మంది వున్నారంటూ రెండు రోజులకు గాని రిపోర్ట్ ఇవ్వరు ఆ మహానుభావుడు. అయినిచ్చిన రిపోర్ట్ బయట లేబొరేటరీల్లో పరీక్ష చేసి ఇచ్చే రిపోర్ట్ ప్రైవేట్ ఆసుపత్రులను చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. ప్రజా సంక్షేమార్థం జిల్లా వైద్యాధికారి ఒకసారి రాపూరు ఆసుపత్రికి వెళ్ళి పరిస్థితి పరిశీలించి చక్కదిద్దండి సార్!

కందలపాడుకు మెటల్ రోడ్డు కావాలి

వెంకటాచలం మండలం కందలపాడు గ్రామానికి మెటల్ రోడ్డు సౌకర్యంతో ఆర్టీసీ బస్ కూడా నిస్తుందట. కాని రోడ్డు మధ్యలో చెరువు కట్ట ప్రాంతంలో రెండు, మూడు వర్షపు చినుకులకే బస్సులు దిగబడి పోయి దివాలా సౌకర్యానికి ... ప్రభుత్వ ఎస్ సి శేషారెడ్డికి గ్రామస్తులు తెలిపారు. ఆయన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా రోడ్డుకు ఖర్చయ్యే రెండు లక్షల

దేముళ్ల మంత్రిని భయపెడుతున్న రాహు బూచి!

దేముళ్ల మంత్రి యానాదిరెడ్డి గారికి ముఖ్యమంత్రి అంటే భయముందో లేదో తెలీదు కానీ 'రాహుకాలానికి మాత్రం మంత్రి తెగ భయపడి పోతున్నారు. దేముళ్ల మంత్రికి మొదటి నుంచి జాతకాల పిచ్చి. తిథి, నక్షత్రాలు, గ్రహాల కదలికలంటే ఎక్కడలేని గిరి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో సర్కార్ల మనుగడ గురించి, నాయకుల పదవుల గురించి అలవుగా జాతకం చెప్పటం (నిజమైనా! నిజం కాకపోయినా) మంత్రి గారికి అలవాటైన విద్య. అలాంటి మంత్రిగారు తనకు 'రాహు' గండం వుందన్న విషయాన్ని పసిగట్టారో ఏమో? ఈ మధ్య రాహుకాలంలో ఏ పనీ చేయకుండా మడిగట్టుకు కూర్చుంటున్నారట. చివరకు నోరు విప్పి మాట్లాడ్డానిక్కూడా మంత్రిగారు వెనకడుగేస్తున్నారంటే 'రాహు' బూచి ఆయనను ఎంతగా భయపెడ్తుందో అర్థం చేసుకోవచ్చు.

ఇటీవల సచివాలయంలో మంత్రిని కలిసేందుకు వెళ్లిన అధికారులతో మాట్లాడ్డానికి దేముళ్ల మంత్రి నిరాకరించారట. దీంతో బిత్తర పోయిన అధికార గణం అసలు కారణాన్ని తెలుసుకొని ముక్కుమీద వేలేసుకున్నారు. అధికారులు వెళ్లినప్పుడు మంత్రి రాహుకాల మౌనవ్రతంలో వుండినారట.

అలాగే సచివాలయంలోని విలేఖరుల బృందం వార్తా సేకరణకు మంత్రి గారి కార్యాలయానికి వెళ్లినపుడు వారిని కూడా రాహుకాలం కాటేసింది. మంత్రిగారు ఇతరత్రా విషయాలపై నోరు విప్పకుండా తేనీరు ఇప్పించి విలేకరుల్ని సాదరంగా వెళ్లి రమ్మన్నారట. ఈసారి ఎప్పుడైనా వచ్చే ముందు రాహుకాలం గమనించి రమ్మని మరీ కోరాడట. ఇకముందు ఎవరైనా మంత్రిగారిని కలవాలంటే ముందుగా రాహుకాలాన్ని గమనించి వెళ్లడం మంచిది.

ఎప్పుడూ ఎందువల్లో కలవవు. రెండు రోజుల పాటు ఇన్‌పేషంట్లుగా వుంచాల్సిన వారికి మామూళ్లిస్తేనే బెడ్ సౌకర్యం; లేకుంటే సొంత చాపే గతక్కడ. ఆసుపత్రిలో సౌకర్యాలూ అంతంత మాత్రంగానే వున్నాయి. వైద్య సిబ్బంది ధన దాహం మూలంగా వచ్చే కొద్ది పాటి రోగులు భయపడి ఆసుపత్రికి రావడం మానేశారు. గతంలో వి.వి.జి. కృష్ణమూర్తి డాక్టర్‌గా పనిచేసే టప్పుడు రాత్రి, పగలు తేడా లేకుండా ఆసుపత్రిలో రోగులుండే వారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు నమోదు కాలేదనుకొని రాపూరు ప్రాంతీయు లందరూ ఆరోగ్య వంతులు భ్రమపడితే ముందు కిటకిట లాడుతున్న

మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కనీస రోడ్డు వసతి లేని ఆ గ్రామాన్ని 91 లో సందర్శించిన దివంగత రాపూరు ఎమ్మెల్యే సుప్యల వెంకట రత్నం నాయుడు 2 లక్షల రూపాయల గ్రాంటు మంజూరు చేయించారు. ఆ గ్రాంటుతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు మూడు కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు, మరో కిలో మీటరు మెటల్ రోడ్డు వేసి నిధులు అయిపోయాయని చేతులు దులుపు కున్నారట. దీనివల్ల 2 కిలో మీటర్ల రోడ్డు పని పూర్తి కాకుండానే నిల్చిపోయింది. కొద్దో, గొప్పో రోడ్డు ఏర్పడడంతో కొంత కాలం నుంచి రూపాయల మంజూరు విషయం పరిశీలిస్తానన్నారు. కాని ఇంత వరకు నిధులేవీ మంజూరు కాలేదని గ్రామస్తుల ఆవేదన. రాబోయేది వర్షాకాలం;

వెంకయ్యస్వామి నిధులన్నీ గుటకాయస్వాహా

ఇటీవల జిల్లాలో ఆదాయం ఎక్కువగా వున్న స్వాముల జాబితాలో చేరిన గొలగమూడి వెంకయ్యస్వామి ఆస్తులు, ఆదాయం కొంత మంది స్వార్థపరుల చేతిలో చిక్కి అన్యాక్రాంతమై పోతున్నది. ఈ పరిస్థితి తీవ్ర రూపం దాల్చటంతో అదనపు జిల్లా కోర్టు తనపర్య దాఖలైన పిటీష నను సరించి కోర్టు కమీషనర్‌ను కూడా నియమించింది. ప్రస్తుతం వున్న ట్రస్టీలు 1989 డిశంబర్ 31 తేది నుండి 1990 జూలై 2 వరకు హుండీ లెక్కల పుస్తకాల మాయం. హిందూ పురావస్తు ప్రధాన ఆరోపణ 93 - 94 లో హుండీ ఆదాయం 14, 79, 750 రూపాయలకు సరిగ్గా లెక్కలు లేవట. తలనీలాల ద్వారా వచ్చిన 72 వేలు వస్త్రాల స్వాహాల జాబితాలో

కొరవ 8 వ పేజిలో

గూడూరు రోటరీ కొత్త కార్యవర్గం

గూడూరు వెస్ట్ రోటరీ కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం 30 తేదీ దువ్వూరు నారాయణ రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో జరుగ నున్నది. రోటరీ గవర్నర్ డి. భాస్కర రెడ్డి, ఎస్. తారాచంద్ దుగ్గర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని రోటేరియన్ ఓ. సనత్ కుమార్ రెడ్డి తెలుపుతున్నారు.

రాపూరు ఆర్‌టిసి బస్టాండ్ అప్రోచ్ రోడ్డు అధ్వాన్నం

రాపూరు గుండా నెల్లూరు, వెంకటగిరి, గూడూరు, పొదలకూరు, కడపల నుండి ఎన్నో ఆర్‌టిసి బస్సులు వచ్చి పోతుంటాయి. ఇంత రద్దీగా వుంటే ఈ ఆర్‌టిసి బస్టాండులోకి పోయే రోడ్డు గాని, బస్టాండు నుంచి బయటకు వచ్చే రోడ్డు గాని ఎప్పుడూ గుంటలు మిట్టలు, రాళ్లు రప్పలతో నిండి బస్సుల్లోని ప్రయాణీకులకు కుదుపులతో ఒళ్లంతా హూనమై పోతూంది. ఈ అప్రోచ్ రోడ్డను ఆరు నెలల కొకసారి వేసేందుకు ఆర్‌టిసి వారు నిష్పక్షం కట్టుకొంటున్నా అవి వేసే కాంట్రాక్టర్లు మాత్రం ఉత్త వెర్రిమట్టి పోసి తూతూమంత్రంగా చేస్తున్నారు. వేయవలసిన కంకర, తారు తగుపాళ్లలో వేయక, సరైన రోలింగ్ చెయ్యక బరువైన బస్సులు ఎక్కి ఎక్కక ముందే రోడ్డు నాశనమై పోతున్నది. సరిగా వేయని ఈ రోడ్లకు అంతా సక్రమంగా చేసినట్లు రికార్డుల్లో చూపి అధికారులు, కంట్రాక్టర్లు సొమ్మును వాటాలు పంచు కొంటున్నారు. ప్రజలను కష్టాల పాలు చేస్తున్నారు.

నెల్లూరు చుట్టు పట్టు

విహంగ వీక్షణం

పెంచలయ్య

[illegible] శ్రీ [illegible] పెంచలయ్య 21 [illegible] 23తేది [illegible]

రంగడి భూములు

ఇళ్ళ స్థలాలకు వేలం

శ్రీ తల్పగిరి రంగనాథస్వామికి చెందిన 4 ఎకరాల 78 సెంట్ల భూమి అమ్మకానికి పెట్టారు. [illegible]

[illegible] (60అంకణాలు) [illegible] [illegible]

జిల్లా అధికారులకు సూర్యప్రకాశ్‌రెడ్డి ఫోను

ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ సూర్యప్రకాశ్‌రెడ్డి గతవారంలో నెల్లూరులోని ముఖ్యమైన అధికారులకు ఫోను చేసి, జిల్లాలో 'శమువర్గం' ఎలా [illegible] [illegible]

రొట్టెల పండుగ

రొట్టెల పండుగ ఈసారి [illegible]

[illegible]

వినాయక హాలు స్టే

[illegible]

జగదీశ్‌కు అంతర్జాతీయ అవార్డు

[illegible]

చెక్‌పోస్టుపై దాడి

నెల్లూరు వెంకటేశ్వర పురం దగ్గర వుండే కమర్షియల్ ట్యాక్సు చెక్ పోస్టుపై [illegible] 66 [illegible]

వినాయక హాలు — 4 పేజీ కారవ

[illegible] ట్రస్టుబోర్డు [illegible] అధికారులకు. [illegible] వారు [illegible]. కాని మంత్రి [illegible] సీలు [illegible] చెప్పారట. దేవాదాయ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి [illegible] ఒక్కరోజు, [illegible] అధికారులు [illegible]. ఆదివారం రావడంతో కోర్టు [illegible] భయంతో, సోమవారం [illegible] 5 గంటలకు కోర్టులు తెరవడానికి ముందుగానే ఎంఆర్ఓ సహాయంతో మంది మార్బలంతో వెళ్లి సీలు వేసేశారు. హాలు సిబ్బంది అడ్డం రాలేక ప్రక్కకు తప్పుకొన్నారు.

హాలుతో పాటుగా, వెంకట్రామా అండ్కో, దాని ప్రక్కనే వున్న మందుల షాపులకూ ఖాళీచేయమని నోటీసు ఇచ్చారు. వెంకట్రామా అండ్కో వారు నెలకు రు.500ల బాడుగ చెల్లిస్తున్నారు; ఈ ఏడాది నుంచి 35 శాతం పెంచడానికి అంగీకరిస్తూ ట్రస్టు బోర్డుకు పిటిషన్ కూడా పెట్టుకొన్నారట. మందుల షాపువారు మూడు శాతం బాడుగ పెంచడానికి అంగీకరించారట. చట్టం ప్రకారం వారిని ఖాళీ చేయించడానికి లేదు. కాని వారి అభ్యర్థనలను అధికారులు [illegible] లేదు. యూనియన్ బ్యాంకుకు కూడా నోటీసు ఇస్తున్నారు. ఈ భవనాలన్నీ ఖాళీచేసి, కూలగొడితే సువిశాల స్థలం టౌన్ మధ్యలో లభిస్తుంది. అటువంటి ఆస్తి పొందడం మామూలుగా అసాధ్యం. ఈ స్థలాన్నంతటినీ ఒక చీటిగా అమ్మితే, కొనగల్గిన వారు చాలా కొద్దిమందే వుంటారు. ఆ కొద్ది మందిలో ఎవరి ప్రీత్యర్థమో మంత్రి యానాది రెడ్డి గారు [illegible]

అయితే ఇదే [illegible] సంబంధించి, ఇదే స్థలం అనుకొని ఉద్యోగుల కాలనీ వరకు చాలా స్థలం ఆక్రమణలకు గురై వుందని, [illegible] ఆ స్థలం స్వాధీనం [illegible] కాకుంటే కనీసం మార్కెట్ ధరకు [illegible] చేయడం అవసరమని ట్రస్టుబోర్డు ఎండోమెంట్ అధికారులకు [illegible] విన్నవించింది. దాని మీద ఆర్డీఓ విచారణకు కూడా ఆదేశించారట. కానీ ఆ ఫైలు సంగతి ఏమైందో అర్థమే కావడం లేదని బోర్డు ఛైర్మన్ శ్రీ మారుతీ ప్రసాద్ ఆరోపణ. చిల్లి గవ్వ ఆదాయం లేకుండా ఆక్రమించబడిన స్థలాన్ని స్వాధీనం చేసుకోమని అడిగితే పట్టించుకోకుండా, ఎంతో కొంత ఆదాయం ఇచ్చేవారిని మెడబట్టి బయటకు త్రోయడానికి యానాదిరెడ్డిగారు ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఆఫీసర్లపైన అంత ఒత్తిడి ఎందుకు తెచ్చారు? జిల్లాలో, రాష్ట్రంలో అంతకంటే విలువైన దేముళ్ల ఆస్తి ఎన్నోచోట్ల వుంది కదా. వాటన్నింటిపైనా లేని శ్రద్ధ, దీనిపైన మాత్రమే ఎందుకు కల్గింది? ఆయన కిందులో "స్వలాభం" ఏమిటి? ఎవరి నుంచి ఏమి ఆశించి ఆయనింత పట్టిక్‌గా దేముళ్ల ఆస్తిని అన్యాక్రాంతం చేయడానికి ఆదుర్దా పడుతున్నారు? అన్న ప్రశ్నలకు సమాధానం జనమే వెదుక్కోవాల్సి నట్లుంది.

మాగుంట — 2 పేజీ కారవ

రెడ్డి పై దాడులు చేస్తున్నట్లున్నారు. అసలు సంజీవ రెడ్డి గురించి కూడా ప్రధానికి ఫిర్యాదు చేశారు. తమను ఢిల్లీ స్థాయికి పెంచి, ప్రధానికి తన పేరు జ్ఞాపకం చేసినందుకు సంజీవ రెడ్డి ఎంత సంతోష పడి వుంటారో!

సణుగుడు

4 పేజీ కొరవ

సాధ్యపడాలి. చిదంబరం, పాత్రికేయ స్వేచ్ఛ పాలకులకు చిహ్నంగా భావించాలి. విమర్శను క్రీడా స్ఫూర్తితో స్వీకరించే సంస్కృతి మనుష్యుల తరం ఎప్పుడో గతించి పోయింది. పత్రికా స్వాతంత్ర్యాన్ని అత్యధికంగా ఉపయోగించుకొనే నాయకులు అప్రమత్తంగా లేరు. రాజకీయవాదుల చర్మం చాలా దళసరిగా మారింది. "సిగ్గుపోయినవాడికి నవ్వే సిగ్గు, నా ఇష్టమైనవాడికి నవ్వే వినిపి" అనుకుంటూ సిగ్గుశరం లేకుండా ప్రవర్తించ గల్గిన వాడే నాయకుడుగా రాణించ గల్గే రోజులివి. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను పిలువునా దోచుకోగల్గిన వాడే "సమర్థుడు" గా చెలామణి అయ్యే దుర్దినాలివి. అధికారులకు, అధికారంలో వుండే నాయకులకు అర్ధరాత్రి దాటే దాకా అతిథి గృహాలలో అప్పిరనాలుగా ఖుషీ చేయగల్గిన వాడే పెద్ద మనుషులుగా, పెద్దమనిషి వృత్తులుగా పరిగణించబడే రోజులివి. ఐదిపదేళ్ల క్రితం ప్రజా జీవితంలో వుండే వారికి త్రాగుడు, వ్యభిచారం వంటి వ్యసనాలుంటే అవెక్కడ బయట పడతాయోనని భయపడుతూ బ్రతికేవారు. చాటు మాటుగా వ్యవహరించేవారు. కానీ పబ్లిక్ పార్టీలలో విలాసి విశృంఖలత బరితెగింపుగా ప్రదర్శించగల్గడం ఇప్పుడు ఫ్యాషనై పోయింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు సైతం ఆ పార్టీలలో త్రాగి తూలుతున్నారు; పార్టీలిచ్చినవారి అనుగులకు మెతుకులొత్తు తున్నారు. బానిసలుగా బ్రతుకు తున్నారు. కొందరు కాంట్రాక్టర్లు, పెద్ద వ్యాపారులు రాజకీయాలు తలదూరిచి పెద్ద పీట వేస్తున్నారు. ఈ కలుషిత వాతావరణంలో, ఈ విపరీత పరిస్థితులలో స్థానిక పత్రికలు నిజాయితీగా, నిర్భీతిగా వ్యవహరించడమంటే, తప్పు చేసినవారిని వేలెత్తి చూపి వార్తలు వ్రాయడమంటే పులిబోనులో తలపెట్టి ప్రాణాలకు ముప్పు తెచ్చుకునే లెక్కగా వుంది.

అయితే నాయకులు, అధికారులు దిగజారినంతగా ప్రజలు, పాలకులు పతనం కాలేదు. పెత్తనం చేసేవారు, పాలకులు కలిసిపోయి సామాజిక జీవితాన్ని ఎంత దుర్గంధ భూయిష్ఠంగా కలుషితం చేయడానికి వీలౌతుందో, అంతా చేసి చూపుతున్నప్పటికీ, జనం ఆలోచనలు మాత్రం అంతగా కల్మషభరితం కాలేదు. నిజాయితీకి, నిర్భీతికి, స్వచ్ఛమైన వ్యక్తిత్వానికి, శీల పరీక్షణకు సగటు పౌరుడిలో ఇప్పటికీ విలువ, ప్రాధాన్యం క్షీణించలేదు. అందువల్లే ప్రజాభిప్రాయాన్ని చూసి పాలకులు ఇప్పటికీ భయపడుతుంటారు. అధికారం, పెత్తందారీతనం విశృంఖలంగా చెలామణి చేసుకున్నంత కాలం ప్రజలు మూగవారుగానే కన్పిస్తారు. పోరాటంలో సహనం ప్రదర్శిస్తారు. కానీ తమకంటూ అవకాశం వచ్చినప్పుడు ఎంత కఠిన శిక్షవేయడానికి వారు వెనుకాడరు. అంతవరకు ఓర్పుగా ఎదురు చూడటం వారి విశిష్టత. ఇందిరా గాంధీ అంతటి సర్వశక్తిమంతురాలే ప్రజాభిప్రాయం ప్రతికూలించేటప్పటికి ఎంతగా తల్లడిల్లి పోయిందో చూశాం. ప్రజల క్రోధపు వెల్లువలో గడ్డిపోచలుగా కొట్టుక పోయిన నాయకులెందరినో చరిత్ర పుటలు తమలో నిక్షిప్తం చేసుకొంటుంటాయి. అది గ్రహించ లేని వారికోసం ఆ పుటలలో ఎప్పుడూ కొంత భాగం ఎత్తిపెట్టి వుంటుంది. ఈ ప్రజాభిప్రాయమే, ఈ పాఠకుల అభిమానమే స్థానిక పత్రికకు కొండంత అండ. పాఠకులలో సామభూతి, మద్దతు వున్నంతకాలం ఏ పాత్రికేయుడినీ ఏ పాలకుడూ ఏమీ చేయలేరు.

జిల్లాలో తలలో నాలుక గంగాధరంగారు అటువంటి పెత్తందారీ తనం చలాయిస్తున్నారు. ఆయన గతం ఎంత ఘనతరమైందో జిల్లావాసులందరికీ తెలుసు. దురదృష్టవశాత్తు వర్తమానం కూడా అంతే "ఉజ్వలం" గా వుంది. మాగుంట సుబ్బరామిరెడ్డి గారి అండ, గంగాధరం గారిని ఆదివేల ఢిల్లీ స్థాయికి పెంచింది. నేరుగా ప్రధానితో సంభాషించే అదృష్టం వచ్చించింది. పున్న కొద్ది పరిచయాలను బ్లోఅప్ చేసి, పదిమందిచేత అల్లా అల్పించుకొని బ్రతకగల్గడంలో గంగాధరం గారు బహు నేర్పరి. ఢిల్లీలో ఆయన "పలుకుబడి" ఎంతో మనకైతే తెలియదు గానీ, నెల్లూరులో అధికారులు మాత్రం ఆయనంటే హడలి చస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా వినయంగా ప్రణామాలు చేస్తున్నారు. పిలిస్తే పరుగెత్తు కెళ్ళి ప్రజెంట్ వేసుకుంటున్నారు. ఈ అదృష్టాన్ని, సద్వినియోగం చేసుకొని వుంటే, ప్రజలకు దగ్గర కావడానికి దివ్యక అవకాశంగా వాడుకొని వుంటే- ఎప్పుడూ ఇంకొక నాయకుడికి దాసానుదాసుడిగా కాక, తన కంటూ ఒక గుర్తింపు, గౌరవం పొందేందుకు వీలయ్యేది. జిల్లాలో తానూ ఒక నాయకుడిగా ఎదగాలనే చిరకాల వాంఛితం నెరవేరివుండేది. కాని, కుటిలమైన మొదమోర తిష్టవేసుకుని కూర్చుని వుంటే, మెదడులో మంచి ఆలోచన లెట్లా వస్తాయి?

తనమీద, తనకు సంబంధించిన వారిమీద జమీన్‌రైతులో వార్తలు వ్రాస్తున్నందుకు నన్ను "బొక్కలో త్రోసి మక్కెలిరగ దన్నించే" ఏర్పాటు చేసారట గంగాధరంగారు. ఒకరిద్దరు ఉభయ మిత్రుల దగ్గర ఈ ప్రస్తావన తెచ్చి నన్ను బెదిరించ జూస్తున్నారాయన. నామీద ఆయన కింత దయ గల్గినందుకు నాకెంత ఆనందంగా వుందో చెప్పలేను. వారి "సాన్నిహిత్యం" ఎంత ప్రగాఢమైందో నాకైతే తెలియదు గానీ, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి పేరు గంగాధరం గారి నోట తరచు నానుతూవుంటుంది. ఆ విషయంలోనూ ఆ అధికారి నెల్లూరు పోలీసులకు ఆదేశాలు జారీచేసి నా వెక్కిలు విరగ్గొట్టిస్తానని హామీ ఇచ్చి తన ఆవేశాన్ని ఉపశమింపజేసి, కన్నీళ్లు తుడిచి పంపించినట్లు గంగాధరం గారు చెప్పుకుంటున్నారు. నా వంటి ఒక చిన్న పత్రికా విలేఖరిని బొక్కలో త్రోయించేంత తీరిక, ఓపిక అంత పెద్ద అధికారికి వుంటాదా వుండదో నాకు తెలియదుగాని, గంగాధరం గారు మాత్రం అయన్ను అందుకు వాడుకోవడానికి గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లున్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం ఎటూ తన కనుసన్నలలో, వాకిళ్లలో తిరుగుతున్నది కాబట్టి రాజు తల్చుకుంటే కానిదేముంది?

నేను మాత్రం అందుకు సిద్ధంగా వున్నానని గంగాధరం గారికి, వారి పోలీసు మిత్రులకు వినయంగా మనవి చేస్తున్నాను. సరైన ఎక్సర్ సైజ్ లేక నా వళ్లిమధ్య బరువెక్కి బిగుసుక పోయి వుంది. గంగాధరం గారి పుణ్యాన పోలీసులచేత మర్దన జరిగితే కాళ్లు, కీళ్లు వదులెక్కి చలాకీగా తిరిగే వీలుంటుంది. అప్పటికప్పుడు ఏ బొక్కలో అంటే ఆ బొక్కలో త్రోయాలంటే నేనందులో పడతానో లేదో అనుమానం. భారీ శరీరంకదా! ముందుగా చెప్తే వంటి పట్టు, పొడుగు కొలతలు ఇస్తాను. వాటికి తగ్గ బొక్క ఒకటి రెడీచేసి పెట్టుకుని త్రోసేయవచ్చు. నా మక్కెలు కూడా గట్టివి. మామూలు లాఠీ అయితే విరిగి పోతుంది. ఉదయగిరి కొండలలో దొరికే వల్లమాను అయితే శ్రేష్ఠం. ఎన్ని కావాలో చెప్తే నేనే అన్ని లాఠీలు తయారు చేయించి పోలీసు శాఖకు బహుమానంగా ఇస్తాను. ఆ ముహూర్తమేదో ముందుగా చెప్పండి స్వామి!

వెంకయ్యస్వామి

5 పేజీ కొరవ

చెరిపోయాయట. ప్రసాదాల ఆదాయానికి లెక్కలు లేవు. ఆశ్రమంలో శాశ్వత పూజల కింటూ వచ్చిన విరాళం 16 లక్షల 3 వేల 615 రూపాయలను ఫిక్సెడ్ డిపాజిట్ చేయక స్వంతంగా వాడుకొంటున్నారట పాలకులు. భవన నిర్మాణ నిధి కోసమని 1986 నుండి 16 లక్షల పైగా వసూలు చేసినా, ఖర్చు పెట్టిన పాపాన పోనట్లు మరో ఆరోపణ. బంగారు కలశం కోసమని లక్షలాది రూపాయలు వసూలు చేసినా దానికి లెక్కలు లేవట. రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన కలశం రంగు మారి పోవడం చూస్తే కుంభకోణం కళ్లకు కడుతుందని వెంకయ్య స్వామి ఆశ్రమ వ్యవస్థాపక ట్రస్టీ డాక్టర్ కె. హరిప్రసాద్, సేవాసమితి సెక్రటరీ పట్నం జగన్నాధం ఆరోపిస్తున్నారు. ప్రజలు [illegible] ఒక్కటైనా లక్షలాది రూపాయలు [illegible] మొగం [illegible] [illegible] విచారణ [illegible] [illegible]

శివారెడ్డి పద్యాలు

చదివి చదివి

చదివి చదివి నీవు సాధించేదేముంది
చదవనోడు నాకు సచ్చేదేంది
ఆకిటాకు నీతో అయ్యేది పొయ్యేది
ఏది లేదు మంతో ఏమి గాదు

ఎక్కడ భార్యాబిడ్డలు
ఎక్కడతలిదండ్రియినవారు యిదంతా
టక్కర పొయ్యేటప్పుడు
ఒక్కడేని వెంటరాడు వుల్లాసిరా!

ప్రాకులాట

ప్రాకులాడు కాపు పైపైన జడవాపు
పరుగు లెత్తులాపు పడుతు లేస్తూ
కాలమృత్యువు వచ్చి కవపెట్టుకొనుంది
ఆయిపోయింది టైము అతిజరూరు!

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

తేదీ ఇందిరాభవన్‌లో సభ జరిపి ప్రధాన విషయాలు కార్యకర్తలకు వివరించే ప్రయత్నం చేసింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించిన సభలో ఎమ్మెల్సీ కుమారి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు పిడి శేషారెడ్డి, డాక్టర్ సుందర రామిరెడ్డి, సి.హెచ్. దేవకుమార్ రెడ్డి, పి.ఎమ్.బిల్ కుమార్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమర్థులైన పాలకుడైన పివి నరసింహారావు పరిపాలనలో దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ కుమారి పద్మశ్రీ చెప్పారు. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం తోపాటు గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం పార్లమెంట్ సభ్యులకు కోటి రూపాయలు కేటాయించినట్లు వివరించారామె. జాతీయ టెక్నాలజీ మిషన్ ద్వారా అత్యవసర నియోజక వర్గ తాగునీరు తీర్చే మంచినీటి పథకాన్ని రాపూరు, సర్వేపల్లెలలో కూడా చేపట్టుటకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని పదవిని చేపట్టి దేశ పరిస్థితులు చక్కదిద్దడం తోపాటు అంతర్జాతీయ సంబంధాలను పటిష్ట పర్చినట్లు చెప్పారు. పివి విలువెత్తు శైలవర్ణచిత్రాన్ని అతి త్వరలో ఇందిరా భవనలో ఆవిష్కరించనున్నట్లు పార్టీ ధ్యానాల మధ్య సంజీవరెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ విప్ పిడి శేషారెడ్డి ప్రధాని నీతి నిజాయితీలను ప్రశంసించారు. డాక్టర్ సుందర రామిరెడ్డి పివి సరళీకృత ఆర్థిక విధానాల వల్ల దేశం ఎంతో అభివృద్ధి తీర్చుకొని తిరుగులేదని చెప్పారు. సభానంతరం ఎమ్మెల్సీ కుమారి పద్మశ్రీ చేతుల మీదుగా బలహీన వర్గాల వారికి దుప్పట్లు, రిక్షాలు పంపిణీ చేయించారు.

వేమనగా అక్కినేని-

సుబ్బరామరెడ్డి ద్వారా కోరిక తీరబోతూంది!

'వేమన' అలా అంటే వారెవరా అని మన కళ్ల ఎదుట సాక్షాత్కరింప చేసిన అలనాటి మహానటుడు నాగయ్య. వేమనగా నటించాలని గొప్ప అక్కినేని నాగేశ్వర రావు జీవితాశయం. అక్కినేని ఆల. ఆ అన్నీ వేమన వేదాంత ధోరణిలో రాశారు కూడా. అంతలో విజయవంతంగా తీసిన వేమన విశదంగా తీస్తున్నందున. అయినా, అక్కినేనిలో ఆ కోరిక చావలేదు. పోనీ, తాను స్వంతంగా తీద్దామా అంటే, నష్టం వస్తుందేమోనని భయం. ఒకప్పుడు 'సంచలన సినిమా' దాసరి నారాయణ రావు అక్కినేనితో ఎప్పుడైనా వేమన చరిత్రను తెరకెక్కించడానికి ముందుకొస్తే, దానికి తాను దర్శకత్వం వహించడానికి ముందుకొస్తానని ప్రకటించి ఉన్నాడు. ఎవరూ ఆసక్తి చూపలేదు. అక్కినేని ఇంత కాలంగా వెన్నంటుతూన్న ఆ ఆశయం నెరవేర బోతుందమా ఆయనతో వేమన చిత్రాన్ని రూపొందించడానికి టి.సుబ్బరామి రెడ్డి తలపోస్తున్నట్లుంది. ఆయన వంటి వారు పూనుకుంటే గాని అక్కినేని ఆశయం తీరదు. చూద్దాం ఏం జరుగుతుందో?

చెన్నారెడ్డి పై ఒక షాట్

"సమసామ్రాట్" పేరుతో ఎ.ఎన్.ఆర్. ఫౌండేషన్ నిర్మించే అక్కినేని జీవిత చిత్రం (120 నిమిషాల వ్యవధి) షూటింగ్ ఇటీవల మద్రాసులో ప్రారంభమైంది. ముహూర్తం షాట్ రాజ్‌భవన్‌లో తమిళనాడు గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డి పై తీయడం జరిగింది. సెప్టెంబర్ 27 విడుదల.

లేడీజాస్‌లో విజయశాంతి

ఎ. కోదండరామిరెడ్డి చిత్రాలు

షూటింగ్ సాఫీగా, సవ్యంగా జరిగి పోతుంది గనుక చాలా మంది నిర్మాతలు నెల్లూరీయులు అపుల కోదండ రామిరెడ్డి దర్శకత్వంలోనే చిత్రాలు నిర్మించడానికి ఇష్టపడతారు. "బొబ్బిలి సింహం" అనంతరం బాలకృష్ణతో రాశీ మూవీ క్రియేషన్స్ చిత్రం, వెంకటేష్‌తో గద్వాల్ వెంకట రామిరెడ్డి చిత్రం, కృష్ణ సుమన్ కాంబినేషన్‌లో తయారయ్యే భాస్ చిత్రం, మోహన్ బాబు సొంత చిత్రం, నాగార్జునతో ఎస్.ఎస్. క్రియేషన్స్ నిర్మించే చిత్రాలను ఎ. కోదండ రామిరెడ్డి అంగీకరించారు.

కరవ 11 వ పేజీలో

కోట రభస

తెలుగు సినిమా రంగం భవిష్యత్తు ఎలా ఉంటుందో! రేపు ఉండగానే బిల్లు చక్కా బెట్టుకోవాలి - అనే జాగ్రత్తయింది చాలా మందిలో ఎక్కువైంది. అందుకే వచ్చిన ప్రతి సినిమాను ఒప్పేసుకుంటున్నారు. కాని, అన్ని సినిమాలలోనూ చేయడం సాధ్యమేనా? అదే పరిస్థితిలో ఉన్నారు కోట శ్రీనివాస రావు. ఆయన వంటి మరికొందరు. ఇటీవల "ప్రైస్ ఫైటర్" చిత్రం షూటింగుకు కోట హాజరు కాలేక పోయినందు వల్ల నానా రభస జరిగింది. చివరికి కోట బయటు మరొకరిని తీసుకున్నారు.

రాధిక చెప్పిననిజం!

కుంద బద్దలు కొట్టినట్లు మాట్లాడంలో రాధిక శర్మాశే ఎవరైనా. ఇట్టిష్టు జీవితం బయగ పండిపోలు. సినిమా రంగంలో అందం, ప్రతిభా పాటవాలు కన్నా అవకాశాలే ప్రధానం. దాన్నే అదృష్టం అని కూడా అనొచ్చు. ఒకటి రెండు చిత్రాలలో నటించినంత మాత్రాన్నే ఇటీవల కొందరు కొత్త తారలు కళ్లు నెత్తికెక్కినట్లు విర్రవీగి పోతున్నారు. చక్కని ప్రవర్తన వల్లే నా వంటి పాత తారలు ఈ ఇండస్ట్రీలో ఇంకా మనగల్గుతున్నారు. ఈ విషయాన్ని కొత్త తారలు గుర్తించాలంటుంది అంది. ఈ హితోక్తిని కొత్త తారలు పట్టించుకుంటారా?

లవ్‌గేమ్

నెల్లూరీయుడు, అలనాటి సుప్రసిద్ధ హాస్యనటుడు కె.వి. రమణారెడ్డికి దగ్గర చుట్టమైన ఎం.ఎస్. కోటారెడ్డికి చాలా కాలం తర్వాత "లవ్ గేమ్" చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం లభించింది. శ్రీకాంత్, ఇంద్రజ నాయకా నాయికలు. కోట శ్రీనివాస రావు, ఆలీ, బ్రహ్మానందం, గుండు హనుమంత రావు, చిట్టిబాబు, సుధీర్, శ్రీలక్ష్మి, భామశ్రీ ఇతర పాత్రధారులు. సంగీతం: రాజ్-కోటి, నిర్మాత: ముదుపూరి కృష్ణమూర్తి.

మళ్లీ శోభన్‌బాబు

"ఓల్డ్ ఈజ్ గోల్డ్" అనేది అందరూ అంగీకరించిన సత్యం. ఒక విజయ వంతమైన తమిళ చిత్రం ఆధారంగా కోడి రామకృష్ణ దర్శకత్వంలో మాధవి కృష్ణా మూవీస్ నిర్మిస్తున్న "ఆస్తి మూరెడు - ఆశ బారెడు" చిత్రంలో శోభన్ బాబు, జయసుధ, కోట శ్రీనివాస రావు, బాబూ మోహన్, కాస్ట్యూమ్స్ కృష్ణ, వై. విజయ కోవై సరళతో పాటు డైరక్టర్ కోడి రామకృష్ణ కూడా ఒక ప్రత్యేక పాత్రలో కనిపించడం విశేషం.

చిరంజీవి ఇమేజ్‌ను డామేజ్ చేసిన చిత్రం

ఎస్‌పి పరశురాం

చిత్రసమీక్ష

అల్లూరు రహం

రాను రాను తెలుగు సినిమాల్లో సహజత్వం కనుమరుగై కృత్రిమత్వం పెచ్చు పెరిగి పోతున్నది. హీరో, హీరోయిన్లను దృష్టిలో పెట్టుకొని కథలల్లడం వల్లే ఈ దౌర్భాగ్య స్థితి దాపురిస్తున్నది. తమిళంలో విజయవంతమైన "వాల్టర్ వెట్రివేల్" చిత్రాన్ని తెలుగులో తిరిగి "ఎస్.పి. పరశురాం" పేర రీమేక్ చేస్తూ హీరో ఇమేజ్ కోసమంటూ నానా హంగామా చేశారు. చిత్రంలో ఎస్.పి. పాత్ర ధరించిన హీరో వీధి రౌడీలతో తలపడుతుంటాడు. ఎస్.పి. స్థాయి అధికారి వాస్తవంగా ఈ పని చేస్తాడా? మామూలుగా ఎస్.పి.లకు సెక్యూరిటీగా ఆధునికమైన ఆయుధం ధరించిన గార్డ్ వుంటారు. చిత్రం మొత్తం మీద అతనెక్కడా కనపడడు. పోనీ ఎస్.పి. పర్సనైనా పిస్టల్ వుండదు వుంటుంది కదా అంటే అదీ తొలిసారి తెరపై కనిపించి వచ్చేయు సైతం వుండదు. హీరోయిజం ఆవిష్కరణకు ఆయుధాలు అక్కర దర్శకుడు తలపోసి నట్టున్నాడు. చిత్రంలో హీరో ఎంత నిజాయితీ పరుడంటే దొంగ సారా స్మగ్లింగ్ చేస్తున్నాడని పెళ్లి పీటల పై వుంటే తన బావను కళ్యాణ మండపం నుండి కటకటాల వరకు నడిపిస్తాడు. అయితే ఒక చెల్లెల అడ దొంగైన హీరోయిన్ మీద మాత్రం ఎందుకో కనికరం చూపుతాడు. ఆమె సరాసరి ఎస్.పి. బెడ్‌రూంలోకి దూరి అతడు తన ప్రియుడని ఇంట్లో వాళ్లందరికీ చెప్పినా దాని ఎత్తుక హృదయానికి హత్తుకుంటాడు. చిత్రం మధ్యమంలో హీరో హోంమంత్రికి సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమింప బడతాడు. కాని సారా స్మగ్లింగ్ జరుగుతుందని ఫోన్ రాగానే రైడింగ్‌కు బయలు దేరి వెళతాడు. ప్రముఖుల సెక్యూరిటీ చూసే పోలీసు అధికారులు లా అండ్ ఆర్డర్ డ్యూటీ, ఫిజిలెన్స్ డ్యూటీ కూడా చేస్తారా? ఏం చూపించినా ప్రేక్షకులు చూస్తారని దర్శకుని నమ్మకమేమో మరి! చిత్రం చివరలో చూపించిన క్లైమాక్స్ కూడా సింధూర పువ్వు పోలిస్ స్టోరీ చిత్రాలను అనుకరించి తీసిన సన్నివేశాలే కనిపించాయి. హీరో డామినేషన్ కోసం విగ్రాంతి మంచి హీరోయిన్‌కు రెస్ట్ ఇచ్చి పాటలకే పరిమితం చెయ్యడం చిత్రాన్ని దెబ్బ తీసింది. అందమైన నటికి ఆరెగా చేసిన మేకపోతు తోడుగా సెంటిమెంట్ పండే సీన్లలో కూడా నటనను రాబట్టుకోవడంలో దర్శకుడు ఘోరంగా విఫల మయ్యాడు.

చిత్రంలో ఏదైనా ప్రత్యేకత వుందంటే, అక్కడక్కడా పేలిన పరుచూరి సోదరుల మాటలు, వేటూరి, భువన చంద్ర రాసిన పాటలే. భారీ నటులను పెడితే సరిపోదు - కథలోనూ నవ వుండాలని నిరూపించిన సారా సీరా చిత్రమే ఎస్.పి. పరశురాం.

గాంధీ శిలం రాజకీయ వాదియైన విశ్వనాథం (రంగనాథ్), కుమారుడైన ఎస్.పి. పరశురాం (చిరంజీవి), తండ్రికి తగ్గ కొడుకు. భవాని శంకర్ (శరత్ సక్సేనా) మూలా ఇన్‌స్పెక్టర్ రాఘువు (దేవరాజ్) వంటి వారి సహకారంతో చిన్నా పిల్లలను కిడ్నాప్ చేసి ఊళ్లు ఫిలిమ్స్ తీస్తుంటారు. అల్లరి చిల్లరి దొంగైన

కరవ 11 వ పేజీలో

జనవాణి

3వ పేజీ కొరవ

పాకిస్తాన్ దుర్నీతిని అడ్డుకోవాలి

గత ఏడాది నవంబర్‌లో 'హజ్రత్‌బల్' సంక్షోభం ఎటువంటి రక్తపాతం లేకుండా ముగిసిందని హాయిగా ఊపిరి పీల్చుకున్నాం. ఈ మధ్య ప్రతి అంతర్జాతీయ వేదిక పైనా కాశ్మీర్ సమస్యను ప్రధాన సమస్యగా చిత్రీకరించి చూపుతూ, తమదే కాశ్మీర్ అని అడుగడుగునా భారత వ్యతిరేక వాదాన్ని ప్రచారం చేస్తున్నది పాకిస్తాన్. ఇటీవల పాకిస్తాన్ దూరదర్శన్‌లో మహాసిరా (ముట్టడి) అనే ధారావాహికను ప్రసారం చేస్తున్నది. ఈ సీరియల్‌లోని ప్రధానాంశం హజ్రత్‌బల్ సంక్షోభమే. దీనిలో మిలిటెంట్లను స్వాతంత్ర్య సమర యోధులుగా, దర్గాలో బందీలైన మహిళలను భద్రతా దళాలు వేధించినట్లుగా చూపారు. భారత భద్రతా దళాలే హింసను పురికొల్పుతున్నట్లు చూపారా సీరియల్‌లో. మనదేశం అనుసరించే విదేశాంగ విధానం పైనా విమర్శలు గుప్పించారు. భారతదేశ ఉన్నతాధికారులు ఈ సీరియల్‌ను చూసి అందులోని వక్రీకరణాంశాలను అంతర్జాతీయ వేదిక పైకి తెచ్చి ఆ సీరియల్‌ను ఆపే ప్రయత్నం చెయ్యాలి.

సికింద్రాబాదు -ఎం. నరసింహారావు

లేబరు డిపార్టుమెంట్ వుండి... లేనట్లే!

షాపులు, హోటలు, మిల్లులు, గుత్తలంగళ్లలో పనిచేసే గుమాస్తాల పరిస్థితి చాలా దారుణంగా దుర్భరంగా వుంది. రోజుకు 15 గంటలు పనిచేస్తున్నా జీతం నెలకు 400 రూపాయలు ఇస్తున్నారు. ఈ విషయాలన్నీ పట్టించుకొని నియంత్రించ వలసిన లేబర్ డిపార్టుమెంట్‌లో ఉలుకు - పలుకు లేదు. ఎన్ని సంవత్సరాల పాటు అంగళ్లలో పనిచేసినా పనిని పోయేటప్పుడు రిక్త చేతులతో పోవాల్సిందే. బేల్దారి కూలీలకు రోజుకు 50 రూపాయలు కూలి యిస్తుంటే, బేల్దారు 75 రూపాయలు సంపాదిస్తున్నాడు. రిక్షా కూలి రోజుకు 100 రూ. ఆటో డ్రైవర్ 200 రూ. సంపాదించు కుంటున్నారన్నది వాస్తవం. కనీస జీతం చట్టం వున్నా అమలు జరిపే వారే లేరు. విద్యుత్, నూనె, చక్కెర, కూరగాయలు, పప్పు వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అటువంటి కాలంలో 400 రూపాయల జీతం ఏ మూలకి సరిపోతుంది. ఇప్పటికైనా కార్మిక శాఖ మేలుకొని ప్రతి ఒక్కరికీ కనీసం నెల జీతం వెయ్యి రూపాయలు ఇప్పించే విధంగా చట్టం చెయ్యాలి. గుమాస్తాల దైన్యస్థితిని అర్థంచేసుకుని ప్రభుత్వం

ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని మనవి.

-పి.వి. రమణయ్య

నెల్లూరు

నెల్లూరు ఫోన్ల తీరే వేరు!

యంత్రాల స్థాయి బాగా క్షీణించి మొదటిస్థానం, సాంకేతిక లోపాల వల్ల, నిర్వహణా సామర్థ్యం దిగజారి పోవటంవల్ల నెల్లూరు ఫోన్ల సేవలం అలంకార ప్రాయంగా వున్నాయి. నెలలో ఏ ఫోను కూడా పది రోజులు పనిచేయదు. పనిచేసినా రాంగ్ కాల్స్, రాంగ్ బిల్స్‌తో వాతలు వాడకం దారులు చెల్లిస్తూ పోతున్నారు. ఏదని ఫోను నెలలో ఎన్ని రోజులు పనిచేసేది ఎవరూ చెప్పలేని పరిస్థితి. కేంద్ర టెలికాం శాఖ మంత్రి గారు చెప్పినట్లు జాతీయ స్థాయిలో టెలిఫోన్ల సామర్థ్యం 45 శాతమేనట. ప్రభుత్వ రంగంలోని ప్రజోపయోగ శాఖ ఇంత దిగజారి పోయిందంటే మన దేశ అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని చెప్పే నాయకులు ఒకసారి ఆలోచించాలి!

నెల్లూరు -ఆచార్య పి.సి. రెడ్డి

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

ఆంధ్రయూనివర్సిటీ ఎన్నికలు గూడ యిప్పుడొచ్చాయి. హెడ్ మాస్టర్ల తరపున మన కనుపర్తి సుబ్రహ్మణ్యంగారు నిలుస్తున్నారు. ఇది వరకు ఎప్పుడూ నెల్లూరుకు ఛాన్సులేదు. ఈమాటైనా అవకాశం యివ్వడం మంచిది. అభ్యర్థి యోగ్యుడు, అర్హుడు.

* * *

గోపాలరెడ్డిగారి టాగూర్ అనువాదాలు 'కచదేవయాని-కర్ణకుంతీ-గాంధారి ఆవేదన కొంత భాగం, 18 తేది రెడ్డిగారు సి.వి. కృష్ణయ్యగారి మిత్ర గృహంలో కర్ణపేయంగా చదివి వినిపించారు. చిత్రాంగద కంటె రుచిగా వున్నవన్నారు రసికాళి. దువ్వూరు కోవకోకిల గారి "గులిస్తాన్" పఠనోత్సవం గూడ జరిపితే బాగుండునని నాసలహా.

అక్కడ రాచకళ - ఇక్కడ ప్రేత కళ!

రాష్ట్ర శాసనసభకు సాధారణ ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ కేంద్ర కార్యాలయం "గాంధీభవన్" వెలవెల బోతుంది. ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం (హిమాయత్ నగర్) కళకళ లాడుతోంది. 'దేశం'లో అంతర్గత కుమ్ములాటలు లేకుండా వున్నప్పటికీ పార్టీ కార్యాలయం మాత్రం నిత్యం జనంతో కిటకిటలాడి పోతోంది. అక్కడి వాతావరణం చూస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేసిందా? అన్న భ్రమ కలుగుతోంది. ఉదయం ఎనిమిది కొట్టగానే 'దేశం' అధినాయకుడు ఎన్టీఆర్ పార్టీ కార్యాలయానికి టంచన్‌గా హాజరవుతున్నారు. అప్పటికే 'అన్న'కు స్వాగతం పలకడానికి ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న సెక్రటేరియట్ సిబ్బందితో సహా కార్యకర్తలు, నాయకులు, బారులు తీరి నిల్చుంటున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా 'అన్న' నిముషం తీరిక లేకుండా గడుపుతున్నారు. పార్టీ సమావేశాలు, ఇంటర్వ్యూలు, పాత్రికేయులతో మాట్లాడ్డం... ఒక్క మాటలో చెప్పాలంటే ఎన్టీఆర్‌కు ఊపిరి సలపటం లేదు. మరో పక్క ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం దరఖాస్తు ఫారాల అంగడివద్ద కొత్త తమ్ముళ్లు క్యూ కట్టి కన్పిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి ఎన్టీఆర్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. సభ్యత్వ రుసుం కింద ఇప్పటికే పదిహేను లక్షల రూపాయలు పోగయ్యాయి. ఎన్టీఆర్‌కు ఈ మొత్తం తృప్తి కలిగించలేదు. అందుకే ఈ నెలాఖరుదాకా సభ్యత్వ కార్యక్రమాన్ని పొడిగించి, సుమారు కోటిన్నర రూపాయల టార్గెట్ నిర్ణయించారు.

అధికారంలో వుండి కూడా 'గాంధీభవన్'కు ప్రేత కళ పట్టుకుంది. [illegible] కూడా రావటం లేదు. గాంధీభవన్ కు ఎదురుగా వున్న సిటీ బస్టాప్ సయితం కనీసం కాస్తంత సందడిగానైనా వుంటోంది. పిసిసి ప్రక్షాళన ఎప్పుడు జరుగుతుందో, గాంధీభవన్ ఎప్పుడు కళకళ లాడుతుందో అంతు చిక్కడం లేదు. గాంధీభవన్ అధినాయకుడు [illegible] తన కుర్చీ కాపాడుకోవడానికి ఢిల్లీని అంటి పెట్టుకున్నారు. ఎలాగూ పిసిసి [illegible] కదా అని పాతవారంతా గాంధీభవన్ గడప తొక్కటం మానేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు గాంధీభవన్‌కు వచ్చే అలవాటు ఎప్పుడూ లేదు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు [illegible] రమణారావు రాజీనామా చేశాక [illegible] అధ్యక్షురాలు ఆ కుర్చీ మీద కూర్చుంటున్నా ఆమెను లెక్క చేసేవారెవరూ కన్పించటం లేదు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్‌కుమార్‌కు [illegible] కుర్చీ కోల్పోవడానికి సిద్ధంగా వున్నాడు. దానితో అడపా దడపా కన్పించే 'యువ జనోత్సాహం' కూడా కనుమరుగైంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు గాంధీభవన్ పట్ల ఎప్పుడూ [illegible]. ప్రస్తుత ముఖ్యమంత్రి కోట్లవారు కూడా ఈ 'సత్సంప్రదాయాన్ని' కొనసాగిస్తుండంతో గాంధీభవన్‌కు 'రాచరిక కళ' కూడా అబ్బకుండా పోయింది. జీతాలు రావన్న భయం కొద్దీ గాంధీభవన్ కార్యాలయ సిబ్బంది [illegible] పోతున్నారు. పిసిసి ప్రక్షాళన జరిగే దెన్నడో తెలీదు కాని [illegible] కాంగ్రెస్ అధిష్టానం గుర్తిస్తే బాగుంటుంది.

> అధికారంలోకి వచ్చేసినట్లే ఎన్టీఆర్ ఇంట జనం మూగుతుంటే గాంధీభవన్‌లో ఈగలు కూడా ముసరడం లేదు!

కోట్లకు ఎసరు
మొదటి పేజీ కొరవ

అసమర్థుడైన నాయకుడ్ని కొనసాగించి చేతులు కాల్చుకునే కంటే, ముఖ్యమంత్రిని మార్చారన్న అపఖ్యాతి వచ్చినా సరే.. సమర్థుడైన నాయకుడ్ని గద్దె ఎక్కించి విజయలక్ష్మిని వరించటం ప్రధానం కాబట్టి పీవీజీ ఆలోచనలు ఈ దిశగా వున్నాయని అంటున్నారు. మరి ప్రధాని దీనికి [illegible] లేదో వేచి చూడాల్సిందే.

పి.వి. ఆపరేషన్ ఇలా వుంటుందా?

ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డిని రాజకీయంగా మార్చకుండా ఇతరత్రా కారణాలపై ఆ పదవినుంచి స్వచ్ఛందంగా తప్పుకునేలా చేస్తారా? ముఖ్యమంత్రికి కొంతకాలంగా ఆరోగ్యం సహకరించటం లేదు. ఆయన ఎలాగూ అమెరికా వెళ్లి కొంతకాలం చికిత్స చేయించుకోవాలను కుంటున్నారు. అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి పదవినుంచి తనంతట తానే తప్పుకునేలా చేస్తే 'ప్రత్యామ్నాయ' విమర్శలకు తావుండక పోవచ్చునని పి.వి. ఆలోచనగా వుందంటున్నారు. ఈ విషయం ఇప్పటికే ముఖ్యమంత్రికి చూచాయగా తెలిపారో లేదో తెలీదు కానీ ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి వచ్చినప్పటి నుంచి చాలా డల్‌గా వుంటున్నారు. కర్నూలులో "షష్ఠిపూర్తి" కంటే మెజార్టీ తగ్గటంతో తగిలిన 'సన్‌స్ట్రోక్' నుంచి ఆయన ఇంకా తేరుకున్నట్లు లేదు. దినదినానికి వేగంగా మారుతున్న ఢిల్లీ అధినేత "[illegible] ఆలోచన" సరిగ్గా ముఖ్యమంత్రికి మనశ్శాంతి లేకుండా చేస్తున్నట్లుంది.

సినిమా

ఆర్భాటం లేకుండా చిత్ర ప్రారంభోత్సవం

చిత్రం ప్రారంభోత్సవాలకు ఎంతో హడావిడి జరుపుతూన్న రోజులివి. అందుకు భిన్నంగా సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో రాజేంద్ర ప్రసాద్ నటిస్తూ, సమర్పించే "మేడమ్" చిత్రానికి నిరాడంబరంగా ప్రారంభోత్సవం జరిగింది. ఇలా ఒక [illegible] దాయానికి శ్రీకారం చుట్ట బడిందని చెప్పక తప్పదు. ఎందుకంటే పేష్ట్ మూకు కథ మీద నమ్మకం వుంది, డైరెక్టర్ ఆరితేరిన వ్యక్తి, పాత్రధారులందరూ అనుభవజ్ఞులు. సెక్సీపియన్లు హేమాహేమీలు ఇన్ని ఉండగా ఎవరి చేతనో తొలి క్లాప్ కొట్టించడం, మరొకరి చేత కెమెరా స్విచ్ ఆన్ చేయించడం సినిమా వార పత్రికల్లో ఫోటోలు వేయించు కోవడం వరకే పరిమితం" అని రాజేంద్ర ప్రసాద్ ఇచ్చిన వివరణతో చాలా మంది ఏకీభవించక తప్పదు.

పరశురాం

9 పేజీ కొరవ

సుకుమారి (శ్రీదేవి) ఈ ముఠా చేతికి చిక్కినా అదృష్టవశాత్తు తప్పించుకొని ఎస్.పి. పరశురాం సంరక్షణ చేరడం, ఇవి తెలిసిన ముఠా ఆమె పై చేసిన దాడిలో తల్లి పోగొట్టు కోవడం జరుగుతుంది. కాలక్రమేణ ఆమె ఎస్.పి. పరశురాం హృదయేశ్వరి అవుతుంది. విశ్వనాథం రాజకీయ రంగం నుండి తప్పుకొన్నాక జరిగిన ఎన్నికల్లో పరశురాం దెబ్బకు రాజీనామా చేసిన ఇన్స్‌పెక్టర్ రాయప్ప హోంమంత్రి అవుతాడు. మంత్రి విశ్వనాథం వల్ల తన కుటుంబం దెబ్బ తిన్న పాత చరిత్రను గుర్తుకు తెచ్చుకొని తన వద్ద సెక్యూరిటీ ఆఫీసర్‌గా పరశురాంను నియమించుకొని అతడ్ని వేధిస్తుంటాడు. ప్రజల సహకారంతో మంత్రికి తగిన బుద్ధి చెప్పడంతో పాటు భవానీ శంకర్ ముఠాను అంత మొందించడంలో తన తమ్ముడు ప్రశాంత్ (హరీష్) ను కోల్పోతాడు పరశురాం.

తమిళ దర్శకుడు వాసు మూల కథకు తెలుగు తనం తేవడంలో దర్శకుడు రవిరాజా పినిశెట్టి విఫల మయ్యాడు. అతనే రాసుకొన్న స్క్రీన్‌ప్లే పటుత్వం లేకుండా పోయింది. పరమారి దొరలు నేటి రాజకీయాలపై తమకున్న కసిని వెళ్లగక్కారు. కట్టలేని ధర్మదేవతను నమ్ముకొని ఈ దేశమే బ్రతుకు తుందని కళ్లు పోయాయని బాధ పడుతున్న హీరోయిన్‌ను హీరో సముదాయిస్తాడు. రౌడీలు రాజకీయ నాయకుల తొత్తులని, ప్రస్తుతం రౌడీ రాజకీయాలు నడుస్తున్నాయని హీరో చేత రాజకీయ నాయకులనూ చెడా మడా తిట్టించారు. హోంమంత్రిని పబ్లిక్ మీటింగ్‌లో సెక్యూరిటీ అధికారియైన తనను అవమానించారని రెచ్చిపోయి చెప్పుతో కొట్టిన సన్నివేశం కాసింత వెరైటీగా వుంది. 'అరిందీ దాకా అత్తకొడకా' ముద్దివ్వు చెడు' 'ఏడవకమ్మా' పాటలు బాగున్నాయి. హిందీ చిత్రం రాజ్‌బాబు లోని ట్యూనింగ్ కాపీ చేసిన కీరవాణి 'అల్లుల్లు ఈ పొద్దు' పాటకు చక్కని సంగీతం అందించ లేక పోయారు. చిన్ని ప్రకాష్ చిరంజీవి స్థాయి నృత్యాలు, విక్రమ ధర్మ పోరాటాలు సమకూర్చ లేక పోయాయి. కె.ఎస్. ప్రకాష్ కెమెరా పర్వాలేదు. నటీనటుల్లో కూడా ప్రత్యేక నటనను దర్శకుడు రాబట్టలేదు. ముఖ్యంగా శ్రీదేవి తన బిడ్డకు తానే విషమిచ్చి చంపానని బాధగా చెప్పే సన్నివేశం ప్రేక్షకులకు కన్నీరుకు బదులు నవ్వు తెప్పిస్తుంది. విలన్లు శరత్ సక్సేనా, దేవరాజ్ విలని బాగుంది. బ్రహ్మానందం క్యారక్టర్ షరా మామూలే. ఖచ్చితంగా చెప్పుకోవాలంటే చిరంజీవి ఇమేజ్ డామేజ్ చేసిన చిత్రం ఎస్.పి. పరశురాం.

ఫోన్ : 27354
జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థసంవత్సర చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2-00 లు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అనుబంధ సంస్థలు

Estd: 1988 ✆ : 25199

Dr. Sarvepalli Radhakrishnan

SCHOOL OF SECONDARY EDUCATION

Somasekharapuram, Behind Jayabharath Hospital, Nellore - 524 003.

S.S.C. Results (1993 - 94) IV Batch *ALL FIRST CLASSES*

P.V. Sireesha, B. Supriya, A.V. Suneel, K. Kalpana, D. Pradeep Kumar, B. Arun, R. Ramu, M. Madhava Reddy, D. Divya, A.R. Kalyan, D. Prasanth Kumar, Y. Siva Theja, D. Aparna

Estd: 1994 ✆ : 25199

Dr. Sarvepalli Radhakrishnan

JUNIOR & DEGREE COLLEGE

(A Centre of Career Guidance)

Tekkemitta Extension (Near New Under Bridge) Nellore - 524 003.

మన భారతదేశంలో 1993 వరకు "Employment Exchanges" లో నమోదు చేసుకొన్న వారి సంఖ్య 3 కోట్ల మంది దాటింది. వాస్తవంగా నమోదు కాని నిరుద్యోగుల సంఖ్య కలుపుకొంటె ఇది 5 కోట్లు దాటుతుంది. వీరిలో అనేక వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు వుండడం శోచనీయం. 26 సంవత్సరాల వయస్సు నిండితే కొన్ని ఉద్యోగాలకు అనర్హులు. 28 సంవత్సరాల వయస్సు నిండితే దాదాపు అన్ని ఉద్యోగాలకు అనర్హులు. 33 సంవత్సరాలు వయస్సు దాటితే ఏ ఉద్యోగానికి అర్హతలేదు. ఇట్టి పరిస్థితులలో ఇప్పటి వరకు నిరుద్యోగులుగా వున్న వారి భవిష్యత్తు ఏమిటి అనేది ప్రభుత్వానికి, తల్లిదండ్రులకు, యువతకు ఊపిరి ఆడని పరిస్థితిగా వుంది.

అందుచేత ఇంటర్ మీడియట్ చదువుతూ (16 సంవత్సరముల) యువత, డిగ్రీ చదువుతున్న (18 సంవత్సరముల) కాబోవు పట్టభద్రులు అకడమిక్ కోర్సుతో పాటు పోటీ పరీక్షలకు కూడా తయారవుతూ, తగిన సామర్థ్యము, అవసరమైన నైపుణ్యత సమకూర్చుకొని 21 సంవత్సరాలు నిండిన పట్టభద్రులు పోటీ పరీక్షలలో నెగ్గి ఒక మంచి ఉద్యోగము అతి స్వల్పకాలములోనే పొందుటకు అనువైన విధముగా మా జూనియర్ మరియు డిగ్రీ కాలేజిని స్థాపించు చున్నాము.

1980 లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌ను స్థాపించి ఇప్పటికే 4, 200 ఉద్యోగములను (Banks, LIC, Central & State Services etc) సాధించుటకు తోడ్పడినాము. కాని కొంత మంది మెరుగైన విద్యార్థులు మా కోచింగ్‌లో చేరినప్పుడే వారు "2 లేదా 3 సంవత్సరముల క్రితమే అంటే డిగ్రీ స్థాయిలోనే IAS, IPS వంటి ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగములకు ప్రయత్నించి వుంటే వారి భవిష్యత్తు బాగుగా ఉండేదని" మా సంస్థలోని ఉపాధ్యాయ బృందం తలచేది. సరియైన శిక్షణతో, సమగ్రమైన పరీక్షలకు తయారీతో మా ఉపాధ్యాయులే కొంత మంది IAS మరియు State Group I Services కు సెలక్టు అనారు. వారి స్ఫూర్తితో యువతకు కొంత చేయూత నివ్వాలనే సదుద్దేశముతో ఈ "కెరియర్ గైడెన్స్" కాలేజిని స్థాపించుచున్నాము.

అడ్మిషన్లు

ఇంటర్ - M.P.C., Bi.P.C., C.E.C., H.E.C.,

డిగ్రీ - B.Com., B.A., [H.E.P] [తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం]

జూనియర్ ఇంటర్‌తో పాటు [M.P.C., Bi.P.C.], EAMCET కోచింగ్ ఇవ్వబడును.

క్లాసుకు 40 మంది విద్యార్థులు - సీనియర్ అధ్యాపకులచే కోచింగ్ - నిపుణులైన అధ్యాపకులచే పోటీ పరీక్షలకు శిక్షణ.

ఫస్ట్‌క్లాసులో పాసైన వారికి అడ్మిషన్ ఇవ్వబడును. S.S.C. లో 80% and above, Inter లో 75% and above వారికి Fee లో రాయితీ కలదు.

డిగ్రీ అయిన వెంటనే ఒక మంచి ఉద్యోగం తమ పిల్లలు సాధించే విధంగా తల్లిదండ్రులు మాతో సహకరించాలని కోరుతున్నాము.

అడ్మిషన్లు జరుగుచున్నవి

ఇంటర్ క్లాసులు ప్రారంభం: 30.6.94

డిగ్రీ క్లాసులు ప్రారంభం: 17.7.94

కళాశాల సొంత భవనములు నిర్మాణములో ఉండుట చేత ప్రాస్పెక్టస్ కొరకు Dr. S.R.K. College of Commerce, Jawaharlal Road, Nellore -3 లో సంప్రదించండి.
Phone: 25199

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,